# CP reviews on bandobast in Moula-Ali



Moula-Ali; Media Express; Rachakonda CP DS Chauhan IPS., visited Moula-Ali in view of Ursu celebrations and other religious events to celebrate Hazrat Ali%µ%s birth anniversary on Wednesday, Thursday and advised the police officials on the arrangements. It is advised to take strict security measures to avoid any untoward incidents. Traffic DCP Abhishek Mahanty IPS., Malkajigiri DCP Janaki IPS, ACP Malkajigiri Naresh Reddy and Malkajgiri Inspector Jagadish were accompanying the CP.

# మౌలాలి ఉర్సు.. పోలీసు బందోబస్తు



మౌలాలి హజ్రత్ అలీబాబా ఉర్సు ఉత్సవాల బందోబస్తు నేపథ్యంలో పలు సూచనలు చేస్తున్న రాచకొండ పోలీసు కమిషనర్ డీఎస్.చౌహాన్, చిత్రంలో డీసీపీ జానకీ ధరావత్, ఏసీపీ నరేశ్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ జగదీశ్వరరావు

గౌతంనగర్, ఫిబ్రవరి 8: మౌలాలి గుట్టపై ఉన్న దర్గాలో హజ్రత్ అలీబాబా జయంతి(పంజా బాబా) సందర్భంగా నిర్వహించిన ఉర్సు ఉత్సవాల పోలీసు బందోబస్తును బుధవారం రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహాన్ పరిశీలించారు. మౌలాలి చిల్లా(మెట్లు) వద్ద, కమాన్, ర్యాంపు తదితర ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. పాతబస్తీ నుంచి వచ్చే వాహనాల పార్కింగ్, ఏనుగులు, గుర్రాలు, ఒంటెలతో వచ్చే ఊరేగింపు వివరాలను అడిగి తెలుసుకున్నారు. బందోబస్తు నేపథ్యంలో సిబ్బందికి తగిన సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసులకు కమిషనర్ సూచించారు. ఈ సందర్భంగా రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్. చౌహాన్ మాట్లాడుతూ.. పోలీసులు అన్ని వేళల్లో అందుబాటులో ఉంటారని, ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని స్థానికులకు సూచించారు. హజ్రత్ అలీబాబా దర్శనానికి వచ్చే భక్తులు, కమిటీ ప్రతినిధులు, దర్గా కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించాలని కోరారు. పోలీసు కమిషనర్ వెంట మల్కాజిగిరి డీసీపీ జానకీ ధరావత్, ఏసీపీ నరేశ్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ బి.జగదీశ్వరరావు, ఎస్సై హరిప్రసాద్ తదితరులు ఉన్నారు.

# రాచకొండ సీపీ పర్యటన

**మౌలాలి, గౌతంనగర్, న్యూస్‌టుడే:** ఉర్సు నేపథ్యంలో రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ బుధవారం మౌలాలిలో పర్యటించారు. దర్గా పరిసర ప్రాంతాల్లో పరిస్థితిని సమీక్షించారు. అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ట్రాఫిక్ డీసీపీ అభిషేక్ మహంతి, మల్కాజిగిరి డీసీపీ జానకి, ఏసీపీ నరేశ్‌రెడ్డి, మల్కాజిగిరి ఇన్‌స్పెక్టర్ జగదీశ్ పాల్గొన్నారు. అనంతరం మల్కాజిగిరి ఠాణాను పరిశీలించారు. సిబ్బంది పని తీరును స్వయంగా అడిగి తెలుసుకున్నారు.



దర్గా ప్రాంతంలో డీఎస్ చౌహాన్, పోలీసు సిబ్బంది